క్లుప్తంగా

విద్యార్థులకు ప్రోత్సాహకం



మాక్లూర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపల్లి సర్పంచ్ వేములపల్లి సుబ్బారావు తన తల్లి తులసమ్మ జ్ఞాపకార్థం పదవ తరగతిలో 10 జీపీఏ మార్కులు సాధించిన విజయ మేరికి గురువారం రూ.10 వేల ప్రోత్సాహకం అందించారు. ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ప్రవళికను ఘనంగా సన్మానించారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో 5 సంవత్సరాలుగా ప్రతి గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగదు అందించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ



వేల్పూర్: అంక్సాపూర్ హైస్కూలుకు స్థానిక సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి రూ.17 వేల విలువైన మైక్‌సెట్ గురువారం వితరణ చేశారు. దీంతో ఆయనను స్కూలు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. హెచ్‌ఎం వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయి ఎదగాలని బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రామందిర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎన్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి జీపీఏలు సాధించాలని కోరారు. పాఠశాల, తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలన్నారు. ఎస్ఎన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సైదు రమేష్ , బీజేపీ నాయకులు ద్యాగ ఉదయ్, మందుల బాలు, అరే రాజేశ్వర్, దొండి ప్రకాష్, కలిగోట ప్రశాంత్, ఉదయగౌడ్ , భరత్, హెచ్‌ఎం చలం, ఉపాధ్యాయులు, విశ్వసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నవీపేటలో..



నవీపేట: గ్రామీణ అభ్యుదయ వికాస సంఘం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సంఘం ప్రతినిధులు వసంత్ కుమార్, గంజి సాయన్న, గోవర్ధన్, మ్యాక రమేష్, నరేందర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం



బాల్కొండ: కిసాన్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన అంగన్ వాడీ కేంద్ర భవనాన్ని గురువారం సర్పంచ్ మానేటీ తులసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రాలకు పిల్లలను క్రమం తప్పకుండా పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాంరాజ్‌గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నాగభూషణం, తదితరులున్నారు.

కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ జోడో కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డేగ పోశెట్టి, గంగాధర్‌గౌడ్, రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో, అలాగే రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. పలుచోట్ల జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



మెండోరా మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు

ప్రశంసాపత్రం..



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్మూర్ ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్



ఆర్మూర్ టౌన్: గోల్‌బంగ్లా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో..



ఆర్మూర్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో.



ఆర్మూర్‌లో జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో...



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో



వేల్పూర్ సొసైటీలో.. డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి



మెండోరా ఠాణాలో .. పోలీసులు



వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో నృత్యాలు



బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో..



రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో..



బోధన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ..



జెండా వందనం చేస్తున్న బోధన్ ఆర్డీవో రాజేశ్వర్



బోధన్ తహసీల్‌లో.. తహసీల్దార్ వరప్రసాద్



ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో ..



రుద్రూర్‌లో.. తహసీల్దార్ ముజీబ్, ఎంపీపీ



వర్ని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ..



కోటగిరి మండలాఫీస్‌లో.. ఎంపీపీ వల్లేపల్లి సునీత



కోటగిరి బీజేపీ ఆఫీస్‌లో.. అధ్యక్షుడు జి.శ్రీనివాస్



కమ్మర్‌పల్లిలో.. తహసీల్దార్ సురేష్



నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ..



డొంకేశ్వర్ తహసీల్ కార్యాలయంలో ..



నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో..



నందిపేట తహసీల్దార్ కార్యాలయంలో ..



నవీపేట తహసీల్‌లో..



చందూర్‌లో..

జోరుగా మద్యం అమ్మకాలు

- బెల్టుషాపులే కేంద్రంగా సాగిన మద్యం అమ్మకాలు
- ఒక రోజు ముందుగానే మద్యం నిల్వలు పెట్టుకుని అమ్మకాలు

మోర్తాడ్(బాల్కొండ): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం అమ్మకాలను నిర్వహించకుండా ఎక్సైజ్ అధికారులు వైన్స్‌లకు సీల్ వేసినా బెల్టు షాపులే కేంద్రంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. డ్రైడే రోజును దృష్టిలో ఉంచుకుని ఒక రోజు ముందుగానే మద్యం నిల్వలను వైన్స్‌ల నుంచి బెల్టుషాపులకు తరలించారు. మోర్తాడ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ధర్మోరా, తిమ్మాపూర్, తాళ్లరాంపూర్ బెల్టుషాపులను వైన్స్ యజమానులే నిర్వహిస్తున్నారు. వీటిల్లో మద్యం నిల్వ ఉంచి ఎక్కువ ధరలకు విక్రయాలను కొనసాగించారు. అధికారులు గ్రామాలకు వచ్చిన సమయంలో బెల్టుషాపుల నిర్వాహకులు దుకాణాలను మూసి ఉంచడం, వారు వెళ్లిన తర్వాత మళ్లీ కొనసాగించడం గమనార్హం.

వసంత పంచమి వేడుకలు

వసంత పంచమి వేడుకలను ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు తమ చిన్నారులకు ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేయించారు. – ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/పెర్కిట్/వేల్పూర్/రుద్రూర్



పడగల్ హైస్కూలులో సరస్వతి మాతకు పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు



ఆర్మూర్ నలంద హైస్కూల్లో పూజలు



వల్లభాపూర్ సరస్వతి విగ్రహ ఏర్పాటు భూమిపూజ



రెంజల్ తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

సీఎం మాట నిలబెట్టుకోవాలి

రెంజల్(బోధన్): నిండు అసెంబ్లీలో గత ఏడాది సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రెంజల్ తహసీల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ రాంచందర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రుద్రూర్: మోస్రా మండల కేంద్రంలోని హైస్కూల్లో పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సంజీవ్ కుమార్‌లను గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోస్రా జెడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్ రెడ్డి సన్మానించారు. విద్యాభివృద్ధి కోసం వారందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుత్ప శ్యామల, హెడ్ మాస్టర్ లక్ష్మీ కాంతారావు, టీచర్లు రాజేందర్, మహేష్, పాఠశాల చైర్మన్ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు



పోతంగల్ షిర్డీ సాయిబాబా ఆలయంలో భక్తులు



మంథనిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపు

కోటగిరి/బాల్కొండ/నవీపేట/పెర్కిట్/కమ్మర్‌పల్లి : పోతంగల్ మండల కేంద్రంలోని షిర్డీ సాయి బాబా ఆలయ 20 వార్షికోత్సవం, నవీపేటలోని అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం, బాల్కొండ మండలం చిట్టాపూర్‌లోని సాయిబాబా ఆలయ 12 వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. అలాగే మెండోరా మండల కేంద్రంలో కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో సతీ సమేతంగా శ్రీవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆర్మూర్ మండలం మంథనిలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక మాత బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ శివారులోని జగదాంబ క్షేత్రంలో శుక్రవారం దేవీ జాతర కనులపండువగా జరిగింది.

చిట్టాపూర్‌లో సాయిబాబా ఆలయంలో..

సమాచారం..

30న పద్మశాలి మండల కమిటీ ఎన్నికలు

నవీపేట: పద్మశాలి మండల కమిటీ ఎన్నికలను ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పుల్గం హన్మాండ్లు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సిలివేరి గణేష్‌లు గురువారం తెలిపారు. ప్రస్తుత మండల కమిటీతో పాటు మహిళా, యువజన విభాగాల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

దివ్యాంగుడికి రూ. 50 వేల చెక్కు అందజేత

రుద్రూర్: మోస్రా మండలానికి చెందిన నూలు ప్రభాకర్ అనే దివ్యాంగునికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.50 వేల చెక్కును గురువారం మండల ప్రజాప్రతినిధులు అందచేశారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చెక్కు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పిట్ల ఉమ, జెడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కత్తి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

SAKSHI
కావలెను
నిజామాబాద్, కామారెడ్డి మరియు నిర్మల్ జిల్లాల్లో ఎక్కడైనా
సర్వీస్ రిప్రజెంటేటివ్స్ (SR) గా
పని చేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను.
అర్హత : ఇంటర్ పాస్ లేదా డిగ్రీ పాస్ వయస్సు : 19 నుండి 30 సం॥లోపు
అనుభవం: ఇతర దినపత్రికలలో సేల్స్ విభాగంలో పనిచేసినవారు.
వివిధ కంపెనీలలో మార్కెటింగ్ రంగాలలో పనిచేసిన వారికి
మరియు కొత్త వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తిగలవారు తేది: 27-01-2023 శుక్రవారము రోజున
ఉ॥ 11 గం॥ల నుండి 3 గం॥ల లోపు బయోడేటా,
2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, జిరాక్స్ సర్టిఫికెట్లతో సంప్రదించండి.
ఇంటర్వ్యూ జరుగు స్థలం:
సాక్షి టౌన్ ఆఫీస్ రైల్వే స్టేషన్ రోడ్, కవిత కాంప్లెక్స్, నిజామాబాద్
అసిస్టెంట్ మేనేజర్ (సర్క్యులేషన్) :
70955 23222
ఎ.సి.ఓ. సెల్ :
99510 27699

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబు : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776 & బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899